# డబ్ల్యుడిటిలకు వాటర్‌షెడ్, విఓ నిర్మాణం పాత్ర, బాధ్యతలపై శిక్షణ నమూనా

సహకారం : - వాసన్

వాసన్

వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015 295/27015296

# డబ్ల్యుడిటిలకు వాటర్‌షెడ్, విఓ నిర్మాణం పాత్ర, బాధ్యతలపై శిక్షణ నమూనా

**లక్ష్యం:** డబ్ల్యుడిటిలకు వాటర్‌షెడ్, విఓ నిర్మాణం పాత్ర, బాధ్యతలపై అవగాహన కల్పించటం
**నేర్చుకునే ఉద్దేశాలు:**
1 సహజ వనరుల గుర్తింపు సమస్యల విశ్లేషణ గురించి తెలుసుకుంటారు
2 వాటర్‌షెడ్ ఉద్దేశాలు అమలుతీరు గురించి తెలుసుకుంటారు
3 విఓ నిర్మాణం పాత్ర, బాధ్యతల గురించి తెలుసుకుంటారు
4 వాటర్‌షెడ్‌లో వనరులు, నిర్వహణ గురించి తెలుసుకుంటారు
**విషయాలు:**
1 సహజ వనరులు గుర్తింపు సమస్యల విశ్లేషణ
2 వాటర్‌షెడ్ ఉద్దేశాలు
3 వాటర్‌షెడ్ కార్యక్రమాల అమలుతీరు
4 విఓ నిర్మాణం
5 విఓల పాత్ర బాధ్యతలు
6 వాటర్‌షెడ్‌లో వనరులు, నిర్వహణ
సమయం: 3 రోజులు

## సెషన్ - 1
**విషయం: పరిచయాలు, బాధ్యతలు**
**పద్ధతి: ఆట ( ఇద్దరిద్దరు కలిసి మాట్లాడటం)**
**కావలసిన వస్తువులు: ఏమీ అవసరం లేదు**
**సమయం: 45 నిమిషాలు**
**వివరణ:** శిక్షణకు వచ్చిన సభ్యులను ఇద్దరిద్దని కలుసుకొని 10నిమిషాలు సమయం కేటాయించి ఆ సమయంలో సాధ్యమైనంత ఎక్కువ సమాచారం (ఉదా: వారి అలవాట్లు, కుటుంబ విషయాలు, వ్యక్తిగతమైనవి మొదలైనవి) ఎదుటి వ్యక్తి నుండి అడిగి తెలుసుకోమని చెప్పాలి.
పది నిమిషాలైన తరువాత ప్లీనరీలో తెలుసుకున్న సమాచారం నుంచి ఒక్క నిమిషంలో ఒకేమాటలో చెప్పమని ఫెసిలిటేటర్ చెప్పాలి.
అనంతరం రివ్యూ చేయాలి. ఈ పరిచయం ఎలా అనిపించింది అడిగి తెలుసుకోవాలి.
**బాధ్యతలు:**
1. మోడరేటర్
2, రిపోర్టింగ్
3. మూల్యాంకనం
పైన పేర్కొన్న మూడు రకాల బాధ్యతలను నేరవేర్చటానికి మూడు గ్రూపులుగా సభ్యులను బాధ్యతలు తీసుకోమని చెప్పాలి. ఈ బాధ్యతలను శిక్షణ మూడురోజులు చేసేటట్లు ఫెసిలిటేటర్ చెప్పాలి.

**సెషన్ - 2**

**సమయం: గంటన్నర**

**విషయం:** సహజ వనరుల సమస్యలు గుర్తింపు - విశ్లేషణ

**ఉద్దేశం:**

- గ్రామ పరిస్థితులు / సమస్యలపై అవగాహన కల్పించడం
- సమస్యలు కారణాలు గుర్తించడం, ప్రభావాన్ని అంచనా వేయడం
- గ్రామ అభివృద్ధి క్రమంలో గ్రామస్తులందరూ కలిసి సామూహికంగా, ఉమ్మడిగా చేపట్టిన కార్యక్రమాలు / అనుభవాలు గుర్తుకు తెచ్చుకోవడం / వాటిని విశ్లేషించడం
- గ్రామ పరిస్థితులనాధారంగా వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశాలను / లక్ష్యాలను చేయవలసిన పనులను వివరించడం
- వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని గ్రామ పరిస్థితులకు అన్వయించడం

**పద్ధతి: సమస్యల వృక్షము**

గ్రూపు చర్చ

**వివరణ:** శిక్షణార్థులను 5 గ్రూపులుగా విభజించి వీటిలో ఒక గ్రూపును భూమి (వ్యవసాయం, ఉమ్మడి వనరులు, అడవులు) సంబంధించిన సమస్యలను గుర్తించి, వీటిలో ముఖ్య కారణాలు వాటివల్ల ప్రభావాలపై చర్చించమని అడగాలి. ఇంకో గ్రూపును నీరు (తాగునీరు - సాగునీరు)కి సంబంధించిన అంశాలపై చర్చించమని కోరాలి. మూడో గ్రూపును పశువులు / జీవ సంపద సమస్యలు, కారణాలు ప్రభావం వంటి అంశాలు చర్చించమని అడగాలి. మిగతా రెండు గ్రూపులు వారి గ్రామంలో ఉమ్మడిగా చేపట్టిన పనులు, వాటివల్ల కలిగిన ఫలితం వంటి అంశాలపై చర్చించమని కోరాలి లేదా (పంటలకు సంబంధించిన అంశాలపై చర్చించమనాలి)పచ్చదనం.

ఒక్కో గ్రూపు అరగంట సేపు చర్చ జరపాలి. చర్చల సారాంశాన్ని మిగతా అందరికీ వివరించాలి.

**మెటీరియల్:** గ్రూపు చర్చల్లో వచ్చిన సారాంశాన్ని క్రోడీకరిస్తూ అవకాశాలు -ఆలోచనలు బ్రోచర్ ఇవ్వాలి. గైడ్‌లైన్స్ (తెలుగు)లో సంబంధిత (14, 42) పారాగ్రాఫ్ నోట్స్ లేదా కరువు నుండి కలిమికి.

**కీలకప్రశ్నలు:**

1 మీ గ్రామంలో భూమి, నీరు,పశుసంపద (పంటలు)కు సంబంధించిన సమస్యలు, కారణాలు, వాటివల్ల కలిగిన ప్రభావం ఏమిటి?

2 మీ గ్రామంలో అందరూ కలసికట్టుగా చేపట్టిన పనులేమైనా ఉన్నాయా వాటివల్ల కలిగిన లాభం / నష్టం వివరించండి

3 ఊళ్లో అందరూ కలసి పని చేసుకోవడానికి వున్న అవకాశాలేమిటి? (సమాధానాలు గ్రూపు చర్చల్లో వస్తాయి)

4 గ్రామ సమస్యలకు ప్రకృతి వనరులకు ఉన్న సంబంధం ఏమిటి?

5 వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశాలేమిటి? అందులో చేయగలిగిన పనులేమిటి?

**సమాధానాలు:** ప్రకృతి వనరులాంటి మన జీవనాధాలు, భూమి, నీరు, పచ్చదనం వంటి కీలక ప్రకృతి వనరుల వలనే మన మనుగడ సాగుతుంది. అవి నాశనమయితే మన మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. ప్రకృతి వనరులను కాపాడుకుంటే మనల్ని మనం కాపాడుకున్నట్లే ఒకరకంగా మనల్ని మనం బ్రతికించుకున్నట్లు, ఎందుకంటే గ్రామానికి సంబంధించిన ప్రతి సమస్య కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రకృతి వనరులతో ముడిపడి ఉన్నవే.

**ఫెసిలిటేటరుకు సలహాలు:**

- శిక్షణార్థుల గ్రామం గురించి మాత్రమే చర్చించాలని చెప్పాలి
- సమస్యల గుర్తింపులో శిక్షణార్థులు సహజ వనరులకు సంబంధించిన అంశాలపై మాత్రమే దృష్టి నిలపేటట్టు చేయాలి
- ఇందులో గ్రూపు చర్చలు పద్ధతుల ఆధారంగా జరుగుతుంది. ఆ పద్ధతులపై అవగాహనకలిగి వుండాలి
- గ్రామ సమస్యలు, ప్రకృతి వనరులకు గల సంబంధాన్ని అన్వయించగలగాలి
- వాటర్‌షెడ్ ఉద్దేశాలను చేయగలిగిన పనులను ముందు జరిగిన చర్చల సారాంశానికి వర్తింప చేసే ప్రయత్నం చేయాలి.

## సెషన్ - 3

**విషయం:** సహజ వనరుల సమస్యల పరిష్కార మార్గాలు

**సమయం: 1.30**

**ఉద్దేశం:** సమస్యలకు పరిష్కారాలు వారే చెప్పగలగాలి

**కావలసిన మెటీరియల్:** పెన్నులు, చార్టులు, బోర్డు

**పద్ధతి:** అప్రిషియేటివ్ ఎంక్వయిరీ

**రీడింగ్ మెటీరియల్:** పరిష్కారాల వృక్షం బ్రోచర్ లేదా కలిసి చేసుకున్న పనుల అనుభవాల విశ్లేషణ ఇక్కడ చేయవచ్చు.

**వివరణ:** ఒక సమస్యని పరిష్కరించుకున్న కొంతమందిని ఒక గ్రూపుగా చేసి ఆ సమస్య ఏ విధంగా పరిష్కరించారు అనే అంశాన్ని పరిష్కారంలో ప్రక్రియ గురించి ఉదా: సమస్యని ఎవరు గుర్తించారు? ఎవరితో చర్చించారు? బాధ్యతలు ఎవరు తీసుకున్నారు? ఇతరుల సపోర్టు ఏ విధంగా తీసుకున్నారు? ఈ అంశాలన్ని అడుగుతూ వారు చెప్పి ప్రక్రియ అంత బోర్డు పై సీక్వెన్సిలో ఫెసిలిటేటర్ రాయాలి. అంత రాసిన తరువాత దానిని సమీకరణ చేస్తూ సమస్యని ఎలా పరిష్కరించుకున్నారు అందరికి తెలియజేయాలి. తరువాత ముందు సెషన్‌లో గుర్తించిన సమస్యలకు అదే చిన్న గ్రూపులలో పరిష్కారాల చెట్టు / వృక్షం వేయమని చెప్పాలి. ఫెసిలిటేటర్స్ కూడా గ్రూపులలో కూర్చుని ఏ విధంగా చెయ్యాలి కొంత ఇన్‌పుట్స్ ఇచ్చి పరిష్కారాల వృక్షం చేయించి ప్రజెంటేషన్స్ చేయించాలి.

ప్రజెంటేషన్స్ అయిన తరువాత సమస్యలతో బాధపడకుండా పరిష్కారా మార్గాలు మీకు చాలావరకు తెలుసు అని గ్రూపు పరిష్కరించుకున్న సమస్యను ఒకసారి చెబుతూ సహజ వనరుల సమస్యలు పరిష్కరించు కొనే శక్తి సామర్థ్యాలు ఉన్నాయి అని ఆత్మవిశ్వాసం వారిలో కలుగజేయాలి.

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

1. సమస్యల పరిష్కారాన్ని సీక్వెన్సీలో రాసి అందరికి అర్థమయ్యేలా చెప్పాలి
2. చిన్న గ్రూపులలో కూర్చుని చర్చలు జరపాలి
3. సహజ వనరుల సమస్యలు పట్ల పూర్తి అవగాహన కల్గి వుండాలి
4. సహజ వనరుల సమస్యల పట్ల అవగాహన కల్గిందా లేదా తెలుసుకొని సెషన్ ముగించాలి

## సెషన్ - 4

**విషయం:** వాటర్‌షెడ్ అంటే ఏమిటి - ఉద్దేశాలు

**ఉద్దేశం:** వాటర్‌షెడ్, ఉద్దేశాలు  గురించి తెలుసుకుంటారు

**పద్ధతి:** లెక్చర్, 3డి మోడల్, ఆకు

**రీడింగ్ మెటీరియల్: బ్రోచర్**

**సమయం: 1 గంట**

**కావలసిన మెటీరియల్:** బోర్డు, బ్రౌన్‌షీట్స్, పెన్నులు

**వివరణ:** బయటకు తీసుకొని వెళ్ళి వాటర్‌షెడ్ ప్రాంతాన్ని చూపిస్తూ వాటర్‌షెడ్ గురించి వివరించాలి

**వాటర్‌షెడ్ అనగా:**

1 వాటర్‌షెడ్ అంటే నీటి పరివాహక ప్రాంతం ఒక ప్రాంతంలో పడిన వర్షం నీరు ఎక్కడి నుండి బయటికి పోతుందో ఆ ప్రాంతాన్నంతా కలిపి వాటర్‌షెడ్ అంటారు. వాటర్‌షెడ్ కార్యక్రమం కోసం సుమారు 500 హెక్టార్ల (1250 ఎకరాల) విస్తీర్ణం గల వాటర్‌షెడ్ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటారు.  వాన చినుకుపడ్డ చోటు నుంచి చినుకులన్నీ కలిపి నీరుపారడం మొదలుకాగానే నేలకోత ప్రారంభమౌతుంది.  కిందకు వెళ్ళిన కొద్ది నీటి పరిమాణం, వేగం పెరుగుతుంది. భూమి కోత ఎక్కువ అవుతుంది.  దానిని ఆపాలంటే నీటి చుక్క పడ్డచోటునే దీనిని అదుపు చేయాలి.  అలా భూమిసారం నిలుస్తుంది.  ప్రతి నీటి చుక్క సద్వినియోగమవుతుంది.  పారే నీరుకు ఎక్కడెక్కడి నుంచి నీరు వచ్చి చేరుతుందో ఆ ప్రాంతమంతా వాటర్‌షెడ్‌గా గుర్తించేది అందుకోసమే . . .

1 వాటర్‌షెడ్ - ముఖ్యభాగాలు

2 రిజ్జిలైన్ - ఎత్తు ప్రాంతం

3 నీరు పారే మార్గం

4 ఔట్‌లెట్ (నీరు బయటకు పోయే మార్గం)

5 ఇదంతా వివరించిన తరువాత వాటర్‌షెడ్ అనగా అర్థమైంది లేనిది ఒకసారి ఫెసిలిటేటర్ చెక్ చేసుకోవాలి. కనీసం కొంతమందైనా చెప్పగలగాలి.

6 వాటర్‌షెడ్ ఉద్దేశాలు వివరించే ముందు సహజవనరుల సమస్యలు గురించి  ఒకసారి గుర్తు చేసుకోవాలి ఆ తరువాత వాటర్‌షెడ్ ఉద్దేశాలు సభ్యులను అడుగుతూ బోర్డుపై రాయాలి.  వచ్చిన విషయాలన్నింటిని సమీకరణ చేసి వాటర్‌షెడ్ ఉద్దేశాలు చెప్పాలి.

**వాటర్‌షెడ్ ఉద్దేశాలు:**

- నేల, నీరు, వృక్ష సంపదల సక్రమ వినియోగం
- పేదలకు, మహిళలకు బతుకుతెరువు అవకాశాలు కల్పించడం
- ఆదాయ ఉపాధి అవకాశాలు పెంచడం
- స్థానిక సాంప్రదాయ విజ్ఞానానికి ప్రోత్సాహం
- పనులు, ఆస్తుల నిర్వహణ మరమ్మతులకు ప్రజలే పూర్తి బాధ్యత వహించడం
- భూమి నీటి వనరుల అభివృద్ధి లాభాలను ప్రాధాన్యతల పరంగా పంపిణీ చేయడం
- తమ సమస్యల తామే తీర్చుకోవడంలో ప్రజల సామర్థ్యాలను పెంచడం

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

- పై ఉద్దేశాలన్ని సభ్యులకు అర్ధమయ్యే రీతిలో తెలియచేయాలి
- అందరిన ఒకొక్క ఉద్దేశం అడిగి తెలుసుకోవాలి
- అందరికి పూర్తిగా ఉద్దేశాల పట్ల అవగాహన కల్గిందా లేదా చెక్ చేసుకొని సెషన్ ముగించాలి

**సెషన్ - 5**

**విషయం:** వాటర్‌షెడ్ కార్యక్రమాలు, అమలు

**ఉద్దేశం:** వాటర్‌షెడ్ కార్యక్రమాలు అమలు తీరు గురించి తెలుసుకుంటారు

**సమయం: 2 గంటలు**

**పద్ధతి:** లెక్చర్, జంబుల్‌గేమ్

కావలసిన మెటీరియల్: జంబుల్‌గేమ్ సెట్స్ 4, బ్రౌన్‌షీట్స్, గమ్,

**వివరణ:** గ్రూపు సభ్యులను చిన్న గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు ఒకొక్క జంబుల్‌గేమ్ సెట్ ఇచ్చి వాటికి వరుసక్రమంలో అమర్చమని చెప్పాలి. ఈ ప్రక్రియకు 30 నిమిషాలు సమయం కేటాయించాలి. తరువాత గ్రూపులన్ని చేశారో లేదో ఫెసిలిటేటర్ గమనించి ఒకగ్రూపును ప్రజెంటేషన్ చేసేటప్పుడు మిగిలిన గ్రూపు సభ్యులు చర్చించేటట్లు చేసి అన్ని గ్రూపులు ఒకే వరుస క్రమంలో వాటర్‌షెడ్ కార్యక్రమాల అమలు తీరు అర్థం చేసుకునేటట్లు చేయాలి. తరువాత ఈ వరుస క్రమంలో వచ్చినటువంటి ముఖ్య అంశాలను ఎవరు చేస్తారు, ఎవరు సహాయం చేస్తారు, ఎలా చేస్తారు అనే పద్ధతిలో మ్యాట్రిక్స్ చేయించి బాధ్యతలు తెలియచేయాలి.

**మ్యాట్రిక్స్ నమూనా ఉదా:**

| క్ర.సం. | ముఖ్య సంఘటన | ఎవరు బాధ్యులు | ఎవరు సహాయం | ఎట్లా చేస్తారు |
|---|---|---|---|---|
| 1 | గ్రామ పంచాయితీతో సంబంధం | వి.ఓ./డబ్ల్యుడిటి | గ్రామపెద్దలు | గ్రామ పంచాయితీ ప్రెసిడెంటును కలసి మాట్లాడటం |

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

1. పైన పేర్కొన్న మ్యాట్రిక్స్ ద్వారా బాధ్యతలు విఓలకు గుర్తించేటట్లు ఫెసిలిటేటర్ సమీకరణ చేసి చెప్పాలి.

## సెషన్ -6

**ఉద్దేశం: పేదలకు ప్రత్యేకమైన సంఘం - గ్రామ సంఘం ఎందుకు అనే విషయంపై అవగాహన ఏర్పడుతుంది.**

**విషయం: విఓ అవసరం**

**కావలసిన వస్తువులు: పేపరు/చార్టు/స్కెచ్ పెన్నులు**

**పద్ధతి: 80శాతం 20శాతం ఆట**

**సమయం: 30 నిమిషాలు**

**వివరణ:**

ఒక బ్రౌన్‌షీటు తీసుకొని దానిని హాలు మధ్యలో పరిచి గ్రూపు సభ్యులలో 8లేక 10మంది (గ్రూపు సభ్యులను బట్టి 30మంది వుంటే) సభ్యులను పిలచి షీటులో 80 శాతం స్థలాన్ని వాడుకొమన్ని చెప్పాలి. వారికి కావలసిన సౌకర్యాలన్నికల్పించాలి. ఉదా: మంచి పెన్నులు, మంచినీరు, కావలసినంత సమయం లైట్స్ వేయాలి, వారు ఏమైనా చేయనీయండి అవసరమైతే ఫెసిలిటేటర్ చేసి కూడా చూపించాలి ఇలా 15 నిమిషాలు గడిచిన తరువాత వారిని విశ్రాంతి తీసుకోమ్మని మిగిలిన సభ్యులందరిని ఒకసారి రమ్మని షీటులో మిగిలిన భాగాన్ని వాడుకోమ్మని చెప్పాలి. వారికి చాలా తక్కువ సదుపాయాలు కల్పించాలి. ఉదా: లైట్స్ వేయకూడదు, ఫెసిలిటేటర్ సహాయం చేయకూడదు, వారిలో వారు మాట్లాడడానికి అవకాశం

ఇవ్వకూడదు, తక్కువ సమయంలో పూర్తి చేయాలంటూ ఫెసిలిటేటర్ కొంత దురుసుగా మాట్లాడుతూ ఎక్సర్‌సైజ్ ముగించాలి.
ఎక్సర్‌సైజ్ అనంతరం రివ్యూ చేయాలి.

**రివ్యూ అడగవలసిన ప్రశ్నలు?**

1. ఎక్సర్‌సైజ్ ద్వారా తెలుసుకున్నదేమిటి?

**ఎక్సర్‌సైజ్ ద్వారా నేర్చుకున్న విషయం**

గ్రామంలో ఎక్కువ శాతం ప్రజలు పేదరికంతో వుండటం వారికి అభివృద్ధి పనులకు కావలసిన ఆలోచనలు, వారిలో ఐక్యత లేకపోవడం, వారికి తగిన సౌకర్యాలు లేకపోవడం, సహకారం లేకపోవడం, అనేది ఈ ఎక్సర్‌సైజ్ ద్వారా తెలియడం. అందుకే పేద ప్రజల అవసరాలను తీర్చడానికి వారిని ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడానికి పేదలు అవకాశాలు లేని వారితో కూడిన ప్రత్యేకమైన గ్రామసంఘం అనేది అవసరం అనే విషయం తెలియజేయాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

- ఫెసిలిటేటర్ అన్ని రకాల సౌకర్యం వాతావరణం కల్పిస్తూ ఎక్కువమంది వున్న గ్రూపుకు తక్కువ సౌకర్యాలు కల్పించాలి.
- సమాజంలో ఈ రకమైన వ్యత్యాసాలు ఉంటాయని తెలియజేస్తూ విఓ అవసరం తెలియజేయాలి.
- రాళ్ళ ఆట ముందు విఓ అయి వుంటే మీ విఓ నిర్మాణం ఎలా జరిగిందనేది చర్చ ద్వారా తెల్సుకోవాలి.

## సెషన్ - 7

**విషయం: బాధ్యతలు గుర్తించుట**

**ఉద్దేశం: విఓ బాధ్యతలు గూర్చి తెలుసుకుంటారు**

**పద్ధతి: కేస్‌స్టడీ విశ్లేషణ (గొడవ)**

**కావలసిన వస్తువులు: గొడవ కేస్‌స్టడీ కాపీలు, బ్రౌన్‌షీట్లు, మార్కర్లు**

**వివరణ:** పై కేస్ స్టడీ ద్వారా బాధ్యతలు ఏమిటన్నది గుర్తించవచ్చు, చిన్న గ్రూపులుగా చేసి గొడవ కేస్‌స్టడీ కాపీలు అందరికి ఇచ్చి వాటిని చదివి విశ్లేషణ చేయమని ఫెసిలిటేటర్ చెప్పాలి. ప్రజంటేషన్ అయిన తరువాత బాధ్యతలనేవి కేస్‌స్టడీ నుండి గుర్తించేటట్లు ఫెసిలిటేట్ చేసి బాధ్యతలను లిస్ట్ అవుట్ చేయాలి.

**కీలక ప్రశ్నలు:**

1. బాధ్యతలు గుర్తించగలిగారా లేదా?

## సెషన్ - 5

**విషయం: బాధ్యతలు (ఆఫీసు బేరర్లు, జిబి, ఇసి, వాటర్‌షెడ్ సబ్ కమిటీ బాధ్యతలు)**

**ఉద్దేశం: ఆఫీసు బేరర్లు, జిబి, ఇసి, వాటర్‌షెడ్ సబ్ కమిటీ బాధ్యతలు తెలుసుకుంటారు.**

**సమయం: 1 గంట**

**కావలసిన వస్తువులు: స్ట్రక్చర్ బొమ్మల చార్టు,** ప్రింటెడ్ ఫ్లాష్‌కార్డ్సు, బ్రౌన్‌షీట్, మార్కర్లు

**పద్ధతి: ఇంట్రాక్టివ్ లెక్చర్**

**వివరణ:** కార్డులపై వున్న బాధ్యతలను చదవాలి తరువాత సభ్యులను ఎవరి బాధ్యత అని తెలుసుకుని

వివరించి స్ట్రక్చర్ చార్టులోని ఆయొక్క బొమ్మ ఎదురుగా అతికించాలి. ఈ విధంగా అన్ని కాపీలు పూర్తయిన తరువాత అన్ని బాధ్యతలను బొమ్మల చార్టు ద్వారా క్రోడీకరించి కింద కీలకప్రశ్నలతో సెషన్ ముగించాలి.

**బాధ్యతలు**

**కార్యనిర్వాహక కమిటీ బాధ్యతలు:**

- వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయించడం, మెరుగుపరచటం ఆమోదాన్ని తెలపటం
- ప్రగతిని పర్యవేక్షించి సమీక్షించటం
- గ్రామస్తులు, డబ్ల్యుడిటిల సహాయంతో యుజిల, ఎస్‌హెచ్‌జిలు ఏర్పాటు చేయటం
- ఆర్థిక నివేదికలు తయారు చేసి జిబి ఆమోదం పొందటం
- కార్యచరణ ప్రణాళిక బడ్జెట్ చేయడం
- సబ్ కమిటీల ఏర్పాటు
- నిధుల సమీకరణ
- బ్యాంకు ఖాతా నిర్వహణ
- సిబ్బంది నియామకం
- కట్టుబాట్లు ఏర్పరచి అమలు పరుచుట
- ఎన్నికల నిర్వహణ
- జిబి సమావేశాల నిర్వహణ
- విఓలో చర్చించిన విషయాలను ఎస్‌హెచ్‌జిలకు తెలియచేయుట

**జనరల్ బాడీ బాధ్యతలు**

- వార్షిక ప్రణాళికను బడ్జెట్‌ను ఆమోదించు
- కొత్త ఎస్‌హెచ్‌జిల సభ్యత్వం ఆమోదం
- కార్యనిర్వాహక కమిటీలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుట
- లక్ష్యాలను నిర్దేశించుట
- కార్యనిర్వాహక కమిటీ పనితీరును పర్యవేక్షించటం
- కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక
- ఆడిటర్ నియామకం

**అధ్యక్షురాలి బాధ్యతలు**

- దైనందిన వ్యవహారాల నిర్వహణ
- సభ్య సంఘాల పనితీరు నివేదికల సమీక్ష
- ఆర్థిక లావాదేవీల నిర్వహణ
- విఓకి ప్రాతినిధ్యం వహించడం
- ఇసి నిర్ణయాలు అమలుపర్చటం

**కార్యదర్శి బాధ్యతలు**

- బ్యాంకు లావాదేవీలు
- ఉత్తర ప్రత్యుత్తరాలు
- అధ్యక్షురాలు లేని సమయంలో తాత్కాలిక అధ్యక్షురాలిని ఎంపిక చేయటం

**కోశాధికారి బాధ్యతలు**

- నగదు లావాదేవీల నిర్వహణ
- విఓ పుస్తకాలు రాయటం, రాయించటం
- ఆడిట్ చేయించటం

- బ్యాంకు లావాదేవీలలో అధ్యక్షురాలు, కార్యదర్శితో పాటు సంతకాలు చేయడం

**కీలకప్రశ్నలు:**

విఓ బాధ్యతలు ఏమిటి?

ఇసి బాధ్యతలు ఏమిటి?

ఫెసిలిటేటర్‌కు సూచనలు:

పైవిషయాలన్నింటిని తెలిపిన తరువాత బాధ్యతలు, విధుల గురించి కొన్ని కీలక ప్రశ్నలు వేస్తూ వాటర్‌షెడ్ ప్రోగ్రాంకు లింక్ చేయాలి.

## సెషన్ - 8

**విషయం: బాధ్యతలు గుర్తించుట**

**ఉద్దేశం: విఓ బాధ్యతలు  గూర్చి తెలుసుకుంటారు**

**పద్ధతి: కేస్‌స్టడీ విశ్లేషణ (గొడవ)**

**కావలసిన వస్తువులు: గొడవ కేస్‌స్టడీ కాపీలు, బ్రౌన్‌షీట్లు, మార్కర్లు**

**వివరణ:** పై కేస్ స్టడీ ద్వారా బాధ్యతలు ఏమిటన్నది గుర్తించవచ్చు, చిన్న గ్రూపులుగా చేసి గొడవ కేస్‌స్టడీ కాపీలు అందరికి ఇచ్చి వాటిని చదివి విశ్లేషణ చేయమని ఫెసిలిటేటర్ చెప్పాలి. ప్రజంటేషన్ అయిన తరువాత బాధ్యతలనేవి కేస్‌స్టడీ నుండి గుర్తించేటట్లు ఫెసిలిటేట్ చేసి బాధ్యతలను లిస్ట్ అవుట్ చేయాలి.

**కీలక ప్రశ్నలు:**

1. బాధ్యతలు గుర్తించగలిగారా లేదా?

## సెషన్ -9

**విషయం: బాధ్యతలు (ఆఫీసు బేరర్లు, జిబి, ఇసి, వాటర్‌షెడ్ సబ్ కమిటీ బాధ్యతలు)**

**ఉద్దేశం: ఆఫీసు బేరర్లు, జిబి, ఇసి, వాటర్‌షెడ్ సబ్ కమిటీ బాధ్యతలు తెలుసుకుంటారు.**

**సమయం: 1 గంట**

**కావలసిన వస్తువులు:** స్ట్రక్చర్ బొమ్మల చార్టు, ప్రింటెడ్ ఫ్లాష్‌కార్డ్సు, బ్రౌన్‌షీట్, మార్కర్లు

**పద్ధతి:  ఇంట్రాక్టివ్ లెక్చర్**

**వివరణ:** కార్డులపై వున్న బాధ్యతలను చదవాలి తరువాత సభ్యులను ఎవరి బాధ్యత అని తెలుసుకుని వివరించి స్ట్రక్చర్ చార్టులోని ఆయొక్క బొమ్మ ఎదురుగా అతికించాలి.  ఈ విధంగా అన్ని కాపీలు పూర్తయిన తరువాత అన్ని బాధ్యతలను బొమ్మల చార్టు ద్వారా క్రోడీకరించి కింద కీలకప్రశ్నలతో సెషన్ ముగించాలి.

**బాధ్యతలు**

**కార్యనిర్వహక కమిటీ బాధ్యతలు:**

- వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయించడం, మెరుగుపరచటం ఆమోదాన్ని తెలపటం
- ప్రగతిని పర్యవేక్షించి సమీక్షించటం
- గ్రామస్తులు, డబ్ల్యుడిటిల సహాయంతో యుజిల, ఎస్‌హెచ్‌జిలు ఏర్పాటు చేయటం
- ఆర్థిక నివేదికలు తయారు చేసి జిబి ఆమోదం పొందటం
- కార్యచరణ ప్రణాళిక బడ్జెట్ చేయడం
- సబ్ కమిటీల ఏర్పాటు
- నిధుల సమీకరణ

- బ్యాంకు ఖాతా నిర్వహణ
- సిబ్బంది నియామకం
- కట్టుబాట్లు ఏర్పరచి అమలు పరుచుట
- ఎన్నికల నిర్వహణ
- జిబి సమావేశాల నిర్వహణ
- విఓలో చర్చించిన విషయాలను ఎస్‌హెచ్‌జిలకు తెలియచేయుట

**జనరల్ బాడీ బాధ్యతలు**

- వార్షిక ప్రణాళికను బడ్జెట్‌ను ఆమోదించు
- కొత్త ఎస్‌హెచ్‌జిల సభ్యత్వం ఆమోదం
- కార్యనిర్వహక కమిటీలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుట
- లక్ష్యాలను నిర్దేశించుట
- కార్యనిర్వహక కమిటీ పనితీరును పర్యవేక్షించటం
- కార్యనిర్వహక కమిటీ ఎన్నిక
- ఆడిటర్ నియామకం

**అధ్యక్షురాలి బాధ్యతలు**

- దైనందిన వ్యవహారాల నిర్వహణ
- సభ్య సంఘాల పనితీరు నివేదికల సమీక్ష
- ఆర్థిక లావాదేవీల నిర్వహణ
- విఓకి ప్రాతినిధ్యం వహించడం
- ఇసి నిర్ణయాలు అమలుపర్చటం

**కార్యదర్శి బాధ్యతలు**

- బ్యాంకు లావాదేవీలు
- ఉత్తర ప్రత్యుత్తరాలు
- అధ్యక్షురాలు లేని సమయంలో తాత్కాలిక అధ్యక్షురాలిని ఎంపిక చేయటం

**కోశాధికారి బాధ్యతలు**

- నగదు లావాదేవీల నిర్వహణ
- విఓ పుస్తకాలు రాయటం, రాయించటం
- ఆడిట్ చేయించటం
- బ్యాంకు లావాదేవీలలో అధ్యక్షురాలు, కార్యదర్శితో పాటు సంతకాలు చేయడం

**కీలకప్రశ్నలు:**

విఓ బాధ్యతలు ఏమిటి?

ఇసి బాధ్యతలు ఏమిటి?

ఫెసిలిటేటర్‌కు సూచనలు:

పైవిషయాలన్నింటిని తెలిపిన తరువాత బాధ్యతలు, విధుల గురించి కొన్ని కీలక ప్రశ్నలు వేస్తూ వాటర్‌షెడ్ ప్రోగ్రాంకు లింక్ చేయాలి.

**సెషన్ -10**

**విషయం: వాటర్‌షెడ్‌లో వనరులు, నిర్వహణ**

**ఉద్దేశం : వాటర్‌షెడ్‌లో వనరులు (ఆర్థిక) గురించి తెలుసుకుంటారు**

**పద్ధతి: గ్రూపుచర్చ**

**సమయం: 1గంట**

**కావలసిన వస్తువులు: చార్టులు, మార్కర్లు, బడ్జెట్‌లో నోట్**

**వివరణ:** సభ్యులను నాలుగు గ్రూపులుగా విభజించి వారికి ప్రస్తుతం వాటర్‌షెడ్ బడ్జెట్ ఎంత? దానిని ఏ ఏ విషయాలకు ఎంత చొప్పున కేటాయించారు? అని ఒక టాస్క్ ఇవ్వాలి వారికి 30 నిమిషాల సమయం కేటాయించాలి? తరువాత ప్రజంటేషన్స్ చేయమని చెప్పాలి. ప్రజెంటేషన్ చేసేటప్పుడు దేనికి ఎంత కేటాయించారు అనేది ఫెసిలిటేటర్ గమనించి అన్ని గ్రూపులపైన తరువాత సమీకరణ చేసి బడ్జెట్ గురించి చెప్పాలి.



## ఎపిఆర్ఎల్‌పిలో వాటర్‌షెడ్‌కు కేటాయించిన నిధి మొత్తం 34 లక్షలు

| | |
|---|---|
| ఎన్ఆర్ఎం (సహజ వనరులకు) | 15 లక్షలు |
| ఉత్పాదకతకు సంబంధించి | 2 లక్షలు |
| పై విషయాలను పెంచటానికి | 7లక్షలు |
| (ఉదా: విత్తనాలు, పౌల్ట్రి, వర్మి కంపోస్టు) | |
| జీవనోపాధులకు | 4 లక్షలు |
| కమ్యూనిటీ కెపాసిటీ బిల్డింగ్ | 3 లక్షలు |
| ఆడ్మినిస్ట్రేషన్ | 3 లక్షలు |
| **మొత్తం** | **34 లక్షలు** |

- దీనిలో కమ్యూనిటీ కెపాసిటీ బిల్డింగ్ 3లక్షలు విఓ ఖర్చు పెడుతుంది.
- జీవనోపాధులకు కేటాయించిన 4 లక్షలు , అడ్మినిస్ట్రేషన్ 3 లక్షలు పిఐఏ ఖర్చు పెడుతుంది.
- ముఖ్యంగా తెలుసుకోవాల్సిన 24 లక్షలు. దేనికెంత అనేది అందరికి అర్థమయ్యేలా ఫెసిలిటేటర్ వివరించాలి.
- ప్రక్రియల మార్గదర్శక సూత్రాలలో చెప్పబడిన దాని ప్రకారం హెక్టారుకు ఆరువేల రూపాయల చొప్పున 500 హెక్టార్లకు 30లక్షలు జీవనోపాధులకు కేటాయించిన 4లక్షలు కలిపి మొత్తం 34 లక్షలు వాటర్‌షెడ్ బడ్జెట్‌గా కేటాయించడం జరిగింది.
- నిర్వహణకు సంబంధించి సహజ వనరులకు కేటాయించిన 15 లక్షలు బడ్జెట్‌ను ఎలా ప్రణాళిక చేసుకోవాలి, ప్రణాళిక చేసిన వాటిపై నిర్వహణ జరిగేలా చూసుకోవాలి.

**సెషన్ -11**
**విషయం: సమీకరణ, ఫీడ్‌బ్యాక్, ముగింపు**
**సమయం: 45 నిమిషాలు**
**పద్ధతి: ప్లీనరీ చర్చ**
**కావలసిన మెటీరియల్: ఫీడ్‌బ్యాక్ షీట్స్**

- ఫెసిలిటేటర్ జరిగిన మూడురోజుల కార్యక్రమాన్ని సమీకరణ చేస్తూ ఉదా: ఏ విషయాలు ఏ పద్ధతిలో చర్చించాం దానిలో నేర్చుకున్నదేమిటని ఫెసిలిటేటర్ సభ్యులను అడుగుతూ బోర్డుపై రాసి సమీకరణ చేయాలి.
- తరువాత సభ్యులందరికి ఫీడ్‌బ్యాక్ షీట్స్ ఇచ్చి ఒక్కసారి వాటి గురించి వివరించి ఫీడ్‌బ్యాక్ తీసుకొని వందన సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించాలి.

- - -

# డబ్ల్యుడిటిలకు వాటర్‌షెడ్, విఓ నిర్మాణం పాత్ర, బాధ్యతలపై శిక్షణ నమూనా

సహకారం : - వాసన్


**వాసన్**

**వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్**

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015 295/27015296